తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# Bhajagovindam
# Part 6

*Ramakantha Rao Chakalakonda*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

(We will publish Sree Ramakaantharao gari translation and commentary on the Bhajagovindam in several installments. He has translated this work into poetic Telugu, as well as easy to understand English. Please be sure to look for them in the upcoming months .. Editor)

**21. yogarato vaabhogaratovaa**
**saN^garato vaa saNgaviihinaH .**
**yasya brahmaNi ramate chittaM**
**nandati nandati nandatyeva**

**యోగరతో వా భోగరతోవా, సంగరతోవా సంగవిహీన:**

**యస్య బ్రహ్మణి రమతే చిత్తం, నన్దతి నన్దతి నన్దత్యేవ**

ఎవ్వని ఎదలో శ్రీహరి వుండునో

వానికే నిత్యానందము దక్కును,

యోగ, భోగ, సంయుక్తుడైననూ,
వానికే దక్కును విహితానందము

హరి నెఱిగినచో హరమగు దు:ఖము
చెఱ బట్టెడి యీ చింతలు తొలగును,

పరమాత్ముడి పద సన్నిధే నరునికి

అవలంబనము, అంతిమ గమ్యము ||స్మరించు||

యీ శ్లోకము చెప్పిన వారు శ్రీ శంకరులవారి శిష్యులు శ్రీ ఆనన్దగిరి ఆచార్యులవారు. ఆత్మజ్ఞానముతో పరబ్రహ్మ స్వరూపమునెఱిగిన వ్యక్తికి ఎచ్చట వున్ననూ, ఏప్పుడైననూ హృదయములో సంపూర్ణ ఆనందము నిండి వుండును. అట్టి ఆనందము సాంసారిక సుఖముల వల్ల ఎన్నటికిని లభించదు. వస్తు విషయముల వచ్చు ఆనందము అసంపూర్ణము, అనిత్యము. కాని పరతత్వ జ్ఞానము వల్ల లభించిన ఆనందము పరిపూర్ణము, నిత్యము. అట్టి ఆనందము పొందు వ్యక్తి, యోగ యుక్తుడుగా నుండిననూ, భోగ యుక్తుడిగా యుండిననూ, లేక సంసార బంధములలో కూరు కొని యుండినన ఆ ఆనందము పొందుచునే వుండును. అనగా తామరాకు మీది నీటి లాగా తాను ఎచ్చట వుండిననూ, వానితో మనసు ముడి పెట్టుకొని వుండక, తన కర్తవ్యము తాను నిర్వర్తించుచూ, మనసు భగవంతునిపై లగ్నము జేసి ఆ తన్మయత్వములో పరమానంద భరితుడై వుండును. విధివసాత్ తాను ఎన్ని భౌతిక సంపదల మధ్య వున్ననూ వాని పై ఏవిధమైన సంబంధము పెట్టుకొనక, నిర్లిప్తముగా వాని మధ్య జీవించుచునే మనసు దైవముపై నుంచి సంపూర్ణానందమున తేలియాడుచు వుండును.

The next lesson was taught by Sri Aynandagiri Acharya, he said, hey friend! If your mind is filled with thoughts of Lord, and if you spend all your time in his prayers, what ever life you are leading, whether in mist of worldly pleasures, or in a jungle, weather you are a Yogi or not, whether you are in the company of saints or not, it does not matter. Your mind is then always happy, complacent and detached from sorrow and sadness. You will be smiling enjoying the thoughts of Lord in your mind. In such a condition, what ever physical life you lead, engaged in any activity, you will be leading a detached life. You will be sailing in the river of worldly matters, just like a wood will be sailing in the river, floating along with the waters, irrespective of what is there on the shore. Whether you practice concentration or let your self indulge in sense-enjoyment, or your find pleasure in company; or in solitude, you will be happy, happy, and verily happy, if your mind revels in Brahman. One may take delight in yoga or bhoga, may have attachment or detachment. But only he whose mind steadily delights in Brahman enjoys bliss, no one else. So what is important is what we do in our daily activities, what is important is with how much concentration and dedication, we think of Lord in Mind. Means keep in your mind the Lord irrespective of what you do in your dally walk of life, then you will be the most happiest man.

**22. bhagavad.h giitaa kiJNchidadhiitaa**
**gaNgaa jalalava kaNikaapiitaa .**
**sakRidapi yena muraari samarchaa**
**kriyate tasya yamena na charchaa**

**భగవద్గీతా కించిదధీతా, గంగాజలలవ కణికా పీతా,**

**సకృదపి యేన మురారి సమర్చా, క్రియతే తస్య యమో పిన చర్చామ్**

భగవద్గీత కంఠము నుండిన
గంగా జలము గొంతున నిండిన
విఠలుని నామము ఒక పరి పల్కిన
యముని భయము యిక ఎవరి కుండును ?

మనసా వాచా కర్మతో భువిన
త్రికరణ యోగము తెల్పిన రీతిన
సాధు పురుషుడు సాధన చేసిన
కాలుడు కూడా దరికే రాడు ||స్మరించు||

యీ శ్లోకము చెప్పిన వారు శ్రీ శంకరులవారి శిష్యులు శ్రీ దృఢ భక్తాచార్యులవారు. భగవత్ గీత కొంచమైననూ పఠించిననూ, గంగా జలము కొంచము గొంతున త్రాగిననూ, భక్తితో భగవన్నామము ఒక పరి పల్కిననూ, యముడు కూడా వాని జోలికి పోడు. సత్కార్యములు చేయుచూ, మనసు మాధవుని పై లగ్నము జేసి జీవించు సాధువుకు ఎవ్వరూ కీడు చేయలేరు. శ్రీమత్భగవత్ గీత భగవంతుడు శ్రీకృష్ణ పరమాత్మ ముఖమునుండి వెలువడిన మహా గ్రంధము, దానిని కొంచమైననూ శ్రద్ధగా పఠించిన మోక్షప్రాప్తి కల్గును. త్రికరణ శుద్ధిగా, అనగా మనసా, వాచా, కర్మణా, భగవంతుని పై మనసు నిల్పి, సత్కార్యము లాచరించుచూ బ్రతుకు వ్యక్తికి మోక్ష ప్రాప్తి తధ్యము.

The next lesson was taught by Sri Druda Bhakta Charya, he said, dear Friend! If you read a small verse in Bhagavat Geetha, and take a holy dip in river Ganges, and pray God at least once, then that is good enough to acquire MOKSHAM the salvation, provided you do that with sincerity, devotion, dedication and concentration and fully involved. Your mind, word and thought should coincide in doing that, then you got MOKSHAM.

Those who study the Bhagavadgita even a little, who drink a drop of the Ganga water, and who has perform the worship of the Destroyer of the demon Mura (viz. Shri Krishna) at least once, they have no altercation with Yama. (the Lord of Death).

**23. punarapi jananaM punarapi maraNaM**
**punarapi jananii jaThare shayanam.h .**
**iha saMsaare bahudustaare**
**kRipayaa.apaare paahi muraare**

**పునరపి జననం పునరపి మరణం, పునరపి జననీ జఠరే శయనమ్,**

**ఇహ సంసారే బహుదుస్తారే, కృపయా పారే పాహిమురారే.**

మాటికి మాటికి చచ్చుట పుట్టుట
మాతా గర్భా వాసము చేయుట
ఎడ తెగనిది యీ భవసాగరము
తరణ మసాధ్యము తిరుమల నాధా!

ఎన్ని మారులు చచ్చి పుట్టె దవు
మూత్ర మలినముల మధ్య గడిపెదవు
ఎన్ని మారులవకాశము యిచ్చిన
ఏల మోహమున వదలు కుందువు ?
యిహ లోకముల సుఖముల కొఱకు
ఏల పరమును పరిత్యజింతువు ?
ఏల బోధనలు వీనుల కెక్కక
గురువుల మాటలు గణన చేయవు ?

ఏల శ్రీహరి పాదయుగముపై
శిరమును పెట్టి శరణము కోరవు
నీవు తప్ప నారాయణ ! నాకు
దిక్కు లేదని దైన్యము చెందవు ?

ఘోర భయానక భవ సాగరము
తరణము చేయుము తిరుమల నాధా!
ఈద లేను యిక శక్తి హీనుడను

నీ దయ నాపై చూపగ రావా!

ఈ విధి శ్రీహరి ప్రార్థన జేయుము
పరి పరి ఆతని పదములు పట్టుము
ఒక పరి శ్రీహరి శరణము నొందిన
జన్మ దు:ఖములు అంతము గావా ! ||స్మరించు||

యీ శ్లోకము చెప్పిన వారు శ్రీ శంకరులవారి శిష్యులు శ్రీ నిత్యనాధాచార్యులవారు. యీ సంసార సాగరములో చిక్కి, మాయా మోహమను అంధకార బద్ధులైన మనకు, పుట్టుట, చచ్చుట, మరల తల్లి గర్భమందు తొమ్మిది నెలలు వాసము జేయుట, అను సుడిగుండములో జన్మలకు, జన్మలు గడుపుచున్నాము. ఈ అపార దు:ఖ సంసార సాగరమునుండి వెలువడు మార్గము కానక కడు శోకచిత్తులమైన మనకు శ్రీహరి పాదార విందములు తప్ప అన్య మార్గము లేదు. మన ప్రయత్నముగా, కడు భక్తితో హరిని ధ్యానించుచు, జ్ఞాన, వైరాగ్య సాధనలతో తత్వమునెఱిగి, శరణాగతితో హరి కరుణకు ప్రాప్తులము గావలెను. అంతకు మించి యీ మాయను ఛేదించి, జనన మరణ సుడిగుండమునుండి బయలు వెడలు మార్గము వేరు లేదు. జ్ఞాన, వైరాగ్యములు, తత్వ సాధనకు సరియగు మార్గమును తెల్పును. కాని వాని వలన మాత్రమే మోక్ష ప్రాప్తి చేకూరదు. మోక్ష ప్రాప్తికి అవి రెండు ఉపకరణములు మాత్రమే! దానికి అనువైన సాధనము భక్తి. శరణాగతితో గూడిన భక్తితో భగవంతుని కరుణ వొందవచ్చును. ఒక్కసారి పరమాత్ముని దయ గల్గినచో మోక్షము ముంగిలిలో పూవులా చాలా సులభమగును. కనుక మోక్షాసక్తులైన భక్తులు ఆత్మ విచారణ, భగవత్ప్రార్ధన మున్నగు చర్యలను చేపట్టవలెను.

The next lesson was taught by Sri Nityanada charya, he said, we are in a journey which is endless, this cycle is going for ever. We take birth, lead a life, fully involved in the worldly matters, eat, drink, work, reproduce, become old and deceased and die, without achieving anything spiritually, and again go back to birth. Like that how many times do you spend time in mother’s womb ? Repeated birth, repeated death, and repeated lying in the mother's womb- this transmigratory process is extensive and difficult to cross Is there any end ? If you want to come out of this vicious circle, there is only one way, immediately take the refuge in the lotus feet of Lord, then it will give you protection, HE will take you away from this to eternity. Hay LORD it is indeed hard to cross this boundless ocean of samsara. Oh Murari ! Redeem me through Thy mercy

With a concentrated mind, if you pray even one moment that is good enough. Desires are the enemies for us. As long as we are slaves to desires, as long as we have bondage of desires, where lead a life in jungle taking shade under a tree, getting warmth from sun, filling stomach with alums, there is no use. If we are a wretched puppet at the hands of passions, what ever we do is a waste. So control your desires which are the first step to acquire Moksha.

**24. rathyaa charpaTa virachita kanthaH**
**puNyaapuNya vivarjita panthaH .**
**yogii yoganiyojita chitto**
**ramate baalonmattavadeva**

**రధ్యా కర్పట విరచిత కన్థ:, పుణ్యా పుణ్య వివర్జిత పన్థా:**

**యోగీ యోగని యోజిత చిత్తో, రమతే బాలోన్మత్తవదేవ.**

బ్రహ్మము పైన మనసును నిలిపి
బ్రహ్మానందము పొందెడి వాడు
వస్తు విషయముల యోచన చేయడు
దేని పైన తన దృష్టి మరల్చడు.

వేసెడి వస్త్రము ఉండెడి వాసము
తినెడి తిండి పై దృష్టి మరల్చడు

దొరకిన బట్టతో, చిరిగిన గుడ్డతో

ఉన్మత్తుడి లా ఉండు మహాత్ముడు.

ఆత్మ నియతి గల చిత్తములోన
ఇతర చింతలకు తావు నీయడు
అంతర్ముఖుడై అంతరంగమున
హర్ష డోలికలు వూగుచునుండు.

ద్వంద్వ జగత్తుకు తానతీతుడై
యోగవీధి విహరించుచు నుండు
పరబ్రహ్మ పద ఆరాధనలో
పరమానందము నొందుచు నుండు. ||స్మరించు||

యీ శ్లోకము చెప్పిన వారు శ్రీ శంకరులవారి శిష్యులు శ్రీ యోగానందాచార్యులు. ఆత్మజ్ఞానమునొందిన వ్యక్తికి యీ సంసార విషయములపై ధ్యాస ఉండదు. ఏమి తినుచున్నాడో, త్రాగు చున్నాడో, ఏవస్త్రములు ధరించుచున్నాడో గూడా అతనికి తెలియదు. ఆ స్థితిలో అతడు ఒక ఉన్మత్తుడువలె, బాలుడి వలె చూచు వారికి కనిపించును. చిరిగిన వస్త్రములతో, మాసిన ఆకృతితో అతడు కనిపించ వచ్చును. దానికి కారణము వానికి యీ సంసార విషయములపై ఏ మాత్రము ఆసక్తి లేక పోవుట. అట్టి వానికి మనసు నిశ్చలమై, వ్యవహార ప్రపంచములో మంచి చెడులకు అతీతుడై వ్యవహరించును. మనసు నిర్మలమై, యోగములో నిమగ్నమై, ఆత్మానందమును చెందుచుండును. అన్ని ఆనందముల కన్ననూ మిన్నగు ఆత్మానందము ననుభవించుచూ అతడు పరమోన్నత స్థితిలో పరమాత్మకు చేరువగా యుండును.

The next lesson was taught by Sri YoganandaCharya. He said, dear Friend, a man who acquires self realization, is least bothered about the world. How he lives, and how he leads his life, what dress he wears, what food he eats, for the world he looks like a mad man, but he is in his own world, where he will be in the service and prayers of LORD, full of happiness and joy. He is not bothered at all how others look at him and what they think and say about him. He is in his blissful world of tranquility and eternal pleasure. He who wears a dress made of rags that lie about in the streets, he who walks the path that is beyond merit and demerit the Yogin whose mind is given up to Yoga revels (in Brahman) just as a child or as a mad-man. There is no shortage of clothing for a monk so long as there are rags cast off the road. Freed from vice and virtue, onward he wanders. One who lives in communion with God enjoys bliss, pure and uncontaminated, like a child and as someone intoxicated.

**25. kastvaM ko.ahaM kuta aayaataH**
**kaa me janani ko me taataH .**

iti paribhaavaya sarvamasaaram.h
vishvaM tyaktvaa svapna vichaaram.h

కస్త్వం కో హం కుత ఆయాత:, కామే జననీ కోమే తాత:

ఇతి పరిభావిత నిజ సంసార:, సర్వం త్యక్త్వ స్వప్న విచార:

ఎవడవు నీవు, ఎవడను నేను ?
ఏమీ జగత్తు ? ఎచ్చటి వారము
ఇచ్చట యివ్విధి నేమి కార్యము
ఈ రీతిగ మది విచారించుము

ఎవ్వరు తండ్రి, ఎవ్వరు తల్లి
వారి బంధములు నాతో యేమి
అత్మ రూపులు అందరు జీవులు
ఆత్మకు ఆత్మకు బంధము యేమి ?

దేహ బంధములు తమము మోహమే
ఏల వీనిపై వ్యాకులత్వము ?
మనుషుల బ్రతుకు మహన్నాటకము
మనో కల్పిత మాయా స్వప్నము.

సప్న సమానము సాగెడి జన్మము
నిజము కాదు నాటకము సర్వము
నిజము గానిదీ నర జీవితము
ఏల ఎదన ఎడ బాయని మోహము ? ||స్మరించు||

యీ శ్లోకము చెప్పిన వారు శ్రీ శంకరులవారి శిష్యులు శ్రీ సురేంద్రాచార్యుల వారు. ప్రతి ఒక్కరూ తమ తమ మనసులలో యీ విధముగా ప్రశ్నించుకొన వలెను. నేను ఎవడను, ఎక్కడ నుంచి వచ్చిన వాడను ? యీ జగములో నేను ఏమి చేయుచున్నాను. నాకు తల్లి , తండ్రి, భార్య, బడ్డలు, బంధువులు, శత్రువులు, మిత్రులు, సేవకులు, గురువులు యీవిధమైన పలు సంబంధములతో నాతో ఉన్న వీరందరూ ఎవరు ? వారితో నా ఆత్మకు సంబంధ మేమి ? ఆ బంధము ఎంత పురాతన మైనది, ఎంత కాలము నుంచి కలదు, యింకెంత కాలము వుండును. యీ తనువు తదనంతరము యింకనూ అట్టి బంధము వుండునా ? లేకున్న వారే మగుదురు? నేనేమగుదును. యీ దేహము ఎచ్చట నుండి వచ్చినది, తిరిగి ఎచ్చటకు పోవును. నాయొక్క నిజస్వరూపమేది? యీ విధముగా సంసారమును గూర్చి విచారించవలెను. అప్పుడు మన ప్రశ్నలకు మనకే సమాధానము దొరుకును. ఆ సమాధానములతో ఆత్మ తత్వము అవగతమగును. సంసారము ఒక కల వలె తోచును. మన బంధములన్ని ఒక మిధ్య యని, యీ తను బంధములన్నీ జీవన్నాటకములో మనము ధరించిన పాత్రలని అర్ధమగును. దాని వలన మనసులో అలమిన మోహము నశించి, మమకారము, వ్యామోహము, వస్తు ప్రపంచముపై ఆశా పాశములు నశించి ప్రశాంత చిత్తము కల్గును. దాని మూలముగా బంధ విముక్తులమై పరమానందము బడయగలము. బ్రతుకు యొక్క అశాశ్వతత్వము, తను బంధముల క్షణికత, బుద్బుద ప్రాయమగు

జీవితమును గురించి ఎందరో ఎన్ని విధములుగానో చెప్పరి. అన్నమయ్య యిలా అన్నారు:-

నా నాటి బ్రతుకు నాటకము,
కానక కన్నది కైవల్యము.

పుట్టుటయు నిజము పోవుటయు నిజము,
నట్టనడిమి పని నాటకము,
యెట్ట నెదుటకల దీ ప్రపంచము
కట్ట కడపటిది కైవల్యము.

యీ జీవితంలో అమ్మ, నాన్న, అక్క, చెల్లి, తనయ, తనయుడుగా వేషములు వేస్తూ, ఎన్నో హావ భావములు చూపిస్తూ, మమతాను రాగముల అంధకారములో చిక్కు కొని వున్న మనకు యీ శ్లోకము కను విప్పచేయును.

The next lesson was taught by Surendracharya, he said, dear friend! Take life in the right sense. Who is your mother and who is your father? Who are brothers and sisters ? Who are you? Who am I? Whence have I come? Who are all these persons, what is your relation with them ? Thus enquire, leaving aside the entire world which is comparable to a dream, and is essence less. Look at everything as essence less and give up the world as an idle dream. We are all sprits (Atma), We should take our relationships with anybody as sprit to sprit. If you see them with the bodily relation, then you feel attracted back in to the cloud of MAYA. Then again it leads to sorrow, sadness and all those worldly problems. So understand your role and play your role sensibly, don't get much involved,. Do your duty and leave things to Lord. The life is like a dream. What ever you do in a dream is not true. Similarly life is like a dream, don't take it seriously. The one you have to take serious and get involved is the devotion and service to Lord.

Post your comments on this article